## ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు


మైసమ్మకు పూజలు చేస్తున్న అవినాష్‌రెడ్డి

**షాబాద్, జూలై 28, ప్రభాతవార్త :** హైతాబాద్‌లో సోమవారం ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు నిర్వహిం చారు. బోనాల పండుగకు షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి నాయకులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కు లను తీర్చుకున్నారు. అక్కడ నుండి ఊరేగింపుగా గ్రామస్థులతో కలిసి బొడ్రాయి వద్దకు వెళ్లి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు పాడి పంట లు మంచిగా పండించి అందరిని ఆయురా రోగ్యాలతో కాపాడాలని అమ్మవారి కోరుకు న్నారు. ఈకా ర్యక్రమంలో సర్దార్‌న గర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నరసిం హారెడ్డి, మండల కో ఆప్షన్ మాజీ సభ్యుదు చాంద్‌పాషా, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సూద యాదయ్య, గ్రామ మాజీ సర్పంచ్ శేఖర్, నాయకులు రాజుగౌడ్, గోపాల్, దర్శన్ తదితరులు ఉన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ఆడపిల్ల పుడితే ఆ ఇంటి మహాలక్ష్మి


ఆడబిడ్డ తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం చేస్తున్న శ్రీరామ్‌రెడ్డి

**షాబాద్, జూలై 29, ప్రభాతవార్త :** ఇంట్లో ఆడపిల్ల పుడితే ఆ ఇంటికి మహాలక్ష్మి వచ్చినట్లేనని కాంగ్రెస్ పార్టీ షాబాద్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ రెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని తిర్మలా పూర్‌లో పుట్టిన ఆడ శిశువు తల్లిదండ్రులు సత్తూర్ రమేష్,నందినికి సోమవారం ఆయన ఆర్థిక సాయం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఆడబిడ్డల సంక్షేమం కోసం ప్రోత్సా హకరంగా ఉం దేందుకు తిర్మలాపూర్‌లో పుట్టిన ఆడశిశువు తల్లిదం డ్రులకు రూ.5211 ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 12మంది ఆడపిల్లల తల్లిదం డ్రులకు తాను ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. కరుణాకర్‌రెడ్డి, కృష్ణరెడ్డి, రవికుమార్, బందయ్య, శ్రీనివాస్, సత్యమ్మ ఉన్నారు.

# నేడు రైతులకు రెండవ విడత రుణమాఫీ షురూ

## కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగా రైతు రుణమాఫీ పత్రాల పంపిణీ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 29, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం తీసుకున్న రైతు రుణమాఫీని రెండవ విడతగా లక్ష నుంచి లక్షన్నర రూపా యల వరకు రుణమాఫీని మంగళవారం అమలు చేస్తుంది. మం గళవారం ఉదయం 11.30గంటలకు అయితే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగా రెండవ విడత రైతు రుణమాఫీ పత్రాలను రైతులకు అందించనున్నారు. జిల్లా వ్యాప్తంగ ఇటీవలనే మొదటి విడతగా రైతు రుణమాఫీ కింద లక్ష రూపాయల వరకు ప్రభుత్వం మాఫీ చేసిన సంగతి తెలిసిం దే. ఇక రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన విధంగ ఈ నెలాఖరులో రెండవ విడత లక్ష నుంచి లక్షన్నర రూపాయల వరకు రుణమాఫీని అమలు చేయటానికి శ్రీకారం చుట్టిందని చెప్ప వచ్చు. అయితే ముందుగా మంగళవారం ఉదయం అసెం బ్లీలోని సిఎం రేవంత్‌రెడ్డి రెండవ విడత రుణమాఫీని ప్రారంభించగానే రాష్ట్ర వ్యాప్తంగ రుణమాఫీ జరిగి రైతుల కు సమాచారం అందనుంది. ప్రభుత్వం రైతు రుణమాఫీని మూడు విడతలుగా అమలు చేస్తుందని చెప్పిన విధంగానే కార్యచరణకు దిగిందని చెప్పవచ్చు.

జిల్లాలో రెండవ విడ తలో రుణమాఫీ జరిగిన కొంత మంది రైతులకు రుణమాఫీ పత్రాలను జిల్లా కలెక్టర్ గౌతమ్ అందజేయనున్నారు. దీనికి సంబంధించి వ్యవసా యశాఖ, బ్యాంకర్లు, సంబంధిత అధికారులు పాల్గొన నున్నారు.


షాహిమాం మహ్మద్ ఉస్మాన్ లూథియనితో జాకీర్ షరీఫ్

## మాదకద్రవ్యాలతో మనిషి పతనం

**హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ నేషనల్ ప్రెసిడెంట్ జాకీర్ షరీఫ్**

**షాబాద్, జూలై 28, ప్రభాతవార్త :** మత్తు పదార్థాలు, మా దకద్రవ్యాలు వాడకంతో మనిషి జీవితం పతనమవుతుం దని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ నేషనల్ ప్రెసిడెంట్ జాకీర్ షరీఫ్ అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, వాటి అనర్థాలపై నగరంలో సోమవారం సెమినార్ నిర్వహించారు. ఈసెమినా ర్‌కు ముఖ్యఅతిథిగా పంజాబ్‌కు చెందిన షాహిమాం మహ్మద్ ఉస్మాన్ లూథియాని, అలాగే షాబాద్ నుండి సెమినా ర్‌లో పాల్గొన్న జాకీర్ షరీఫ్ మాట్లాడుతూ....మత్తు పదార్థాలు మని షి జీవితాన్ని నాశనం చేయడంతో పాటు వారి కుటుంబా లు సైతం ఆగమవుతాయన్నారు. మాదకద్రవ్యాలు, మత్తుప దర్థా లు వాడని దేశంగా భారతదేశాన్ని తీసుకువద్దామని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా దేశ అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు.

## ఆవులపై కుక్కల దాడి


తీవ్ర గాయాలతో పడిఉన్న ఆవు

**మేడ్చల్, జూలై 29. ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సి పాలిటీలో ఆవులపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయప ర్చాయి. గుండ్లపోచంపల్లి గ్రామంలోని నరేందర్‌రెడ్డికి చెందిన ఆవు, లేగ దూడ మేతకు వెళ్లగా అక్కడ కుక్కలు మూకు మ్మడిగా వాటిపై దాడి చేశాయి. ఈ దాడిలో ఆవు, లేగ దూడ చెవులు, మెడపై గాయాలయ్యాయి. కాగా ఆరు రోజుల క్రితం మున్సిపల్ పరిధిలోని ఓ పసి బాలుడిపై కుక్కలు దాడి చేసి గాయపర్చగా ఆ చిన్నారుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతు న్నాడు. ఆ ఘటనతోనే స్థానికులు భయంతో ఉండగా ఆవులపై కుక్కలు దాడి చేసిన సంఘటనతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కుక్కల నియంత్రణకు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని, ప్రజలు, పశువుల ప్రాణాలకు కుక్కలతో ముప్పు ఉన్నా నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం సమంజసం కాదని పలు వురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కల నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**నలుగురికి తీవ్రగాయాలు**


చెట్టును ఢీకొన్న కారు

**శామీర్‌పేట, జూలై 29, ప్రభాతవార్త**

తుర్కపల్లి గ్రామ శివారు అచ్చాయిపల్లి చెక్‌పోస్టు చేరువలో రాజీవ్‌రహదారిన జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరరు మృ తిచెందగా, మరో నలుగురికి తీవ్రగాయాలు అయినట్లు పోలీసు లు పేర్కొన్నారు. సోమవారం ఉదయం 8గంటల సమయంలో శామీర్‌పేట మండలం తుర్కపల్లి గ్రామ శివారులో రాజీవ్‌ర హదారిన రోడ్డు ప్రమాదం జరిగింది. కారు చెట్టును ఢీకొ నటంతో కారు నడుపుతున్న వ్యక్తి మృతిచెందగ, మరో నలు గురికి తీవ్రగాయాలు అయ్యాయి. తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీసుల కథనం ప్రకారం నగరంలోని ఆర్‌సి పురంకు చెందిన రాజేశ్వర్‌రావు తన కుటుంబ సభ్యులతో కలిసి కొమురవెల్లి దేవాలయంకు వెళ్లి తిరిగి వస్తుండగ సోమవారం ఉదయం తుర్కపల్లి శివారు అచ్చాయిపల్లి చెక్‌పోస్టు దాటిన తరువాత రాజీవ్‌రహదారిన పక్కన ఉన్న చెట్టును ఆ కారు ఢీకొన్నట్లు తెలిపారు. దీంతో ఆ కారులో ఉన్న రాజేశ్వర్‌రావు (కారునడు పుతున్న), అతని భార్య విజయ, కుమారుడు ప్రవీణ్, కూతు రు ప్రవలిక, అల్లుడు ప్రవీణ్‌కు బలమైన గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. అయితే తీవ్రగాయాలుకు గురైన ఐదు గురిని ఓజోన్ హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించగ కారు నడుపుతున్న రాజేశ్వర్‌రావు హాస్పిటల్‌కు చేరేలోపే మృతిచెం దినట్లు తెలిపారు. మిగతా నలుగురు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీ సులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్పీగారు.. కొడంగల్‌కు ఎస్సైని కేటాయించండి

**కొడంగల్,జూలై 29ప్రభాతవార్త** కొడంగల్ పోలీస్‌స్టేషన్‌లో గత నెలరోజులుగా ఎస్సై లేకపోవడంతో శాంతిభద్రతలకు ఇబ్బం దులు తప్పడం లేదు.ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై భరత్‌రెడ్డి నెలరోజుల క్రితం దీర్ఘకాలిక సెలవులో వెళ్ళడంతో అప్పటినుంచి ఇక్కడ ఎస్సై పోస్టు ఖాళీగానే ఉంది. రాష్ట్ర సిఎం ప్రాతినిత్యం వహిస్తున్న కొడంగల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై లేక పోవడం విడ్డూరంగా ఉందని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ స్పందించి కొడంగల్ పోలీస్‌స్టేషకు త్వ రగా ఎస్సైని కేటాయించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

# అద్రాస్‌పల్లిలో ఇరు వర్గాలమధ్య ఘర్షణ

## కత్తితో దాడులు.. ముగ్గురికి గాయాలు

**శామీర్‌పేట, జూలై 29, ప్రభాతవార్త**

అద్రాస్‌పల్లి గ్రామంలో ఇరు వర్గాల మధ్య గొడవ జరిగి ఘర్షణ పడి కత్తితో దాడి చేసుకోవటంతో ముగ్గురికి గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. సోమవారం ఉదయం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆదివారం రాత్రి శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడుచింతలపల్లి మండలం అద్రా స్‌పల్లి గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. శామీర్‌పేట పోలీసుల, స్థానికుల కథనం ప్రకారం అద్రాస్‌పల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం ఒకే వర్గానికి చెందిన వారు ఇళ్ల నిర్మాణం విషయంలో రెండు పక్క పక్కన ఉన్న ఇళ్ల వారు గొడవపడినట్లు తెలిపారు. అయితే అద్రాస్‌పల్లిలో జీడి మహేశ్, అతని బామర్ది జూపల్లి మహేశ్, జూపల్లి నాగరాజు, జీడి మల్లేశ్, జీడి నర్సింహ్మా, జీడి బాబులు పరస్పర కక్షలతో గొడవ పడి కత్తితో దాడి చేసుకు న్నట్లు తెలిపారు. ఈ ఘటనలో జీడి నర్సింహ్మా చేతికి తీవ్రగాయాలు అయి నట్లు, జీడి మహేశ్‌కు చాతి భాగంలో, జూపల్లి మహేశ్‌కు ముఖంపై గాయా లు అయినట్లు తెలిపారు. ఈ విషయంలో శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తీవ్రగాయాలకు గురైన వారిని ఆర్‌విఎం హాస్పిటల్‌కు తరలించినట్లు సమాచారం. అయితే అద్రాస్‌పల్లి గ్రామంలో సాయంత్రం సమయంలో ఇరు వర్గాల వారు గొడవ పడినట్లు ఆ తరువాత గ్రామస్థుల జోక్యంతో సద్దుమణిగినట్లు సమాచారం. అయితే రాత్రికి గొడవ విషయంపై ఒకరు భామర్దిని,బంధువులను పిలుచుకోవటంతో ఘర్షణలకు దాడులకు దారితీసినట్లు తెలిసింది. కత్తితో దాడి చేయటంతో గాయాలు కావటం గ్రామంలో చర్చనీయాంశంగ మారింది. ఇతర గ్రామాల నుంచి రాత్రి సమయంలో వచ్చి గ్రామంలో గొడవ తీవ్రం కావటంతో కత్తితో దాడికి దిగటం కొందరు గాయాలకు గురికావటం వారి మధ్య మరింత ఘర్షణ పెరిగినట్లు దీనిలో పలువురు గాయాలకు గురైనట్లు సమాచారం. గొడవ సద్దుమణిగినప్పటికీ బంధువులు గ్రామానికి రావటంతోనే ఇరువర్గాల మధ్య ఘర్షన పెరిగినట్లు స్థానికులు భావిస్తున్నారు. శామీర్‌పేట పోలీసులు విచారణకు రంగంలోకి దిగి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ముహూర్తం

**తూంకుంట మున్సిపల్ కౌన్సిలర్ ఎద్దు లక్ష్మినాగేశ్**

**శామీర్‌పేట, జూలై 29, ప్రభాతవార్త** తూంకుంట మున్సిపాల్టీలోని 7వ వార్డులో మున్సిపల్ నిధులు సుమారు 24లక్షల రూపాయలతో చేపట్టె అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు తూంకుంట మున్సిపల్ 7వ వార్డు కౌన్సిలర్ ఎద్దు లక్ష్మినాగేశ్ ముహూర్తం చేశారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని 7వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగ కౌన్సిలర్ ఎద్దు లక్ష్మినాగేశ్ మాట్లాడుతూ 7వ వార్డులోని ద్వారకాపూరికాలనీ నుంచి సాయినగర్‌కాలనీ, మొగుళ్ల చంద్రారెడ్డి కాలనీలకు సుమారు 24లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. 7వ వార్డులో సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు కౌన్సిలర్ ఎద్దులక్ష్మినాగేశ్ పేర్కొన్నారు. దశల వారీగ రోడ్లు, మురికికాలువల సమస్యలను తీర్చటానికి కృషి చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. 7వ వార్డును మరింత అభివృద్ధి చేయటానికి కృషి జరుగుతుం దని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తూంకుంట గ్రామ మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్, ఆయా కాలనీలకు చెందిన పలువురు పాల్గొన్నారు.


అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ ఎద్దు లక్ష్మినాగేశ్, పాల్గొన్న మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్, తదితరులు


విరాళం అందజేసిన దంపతులు

## నూతన శివాలయ నిర్మాణానికి విరాళం

**కుల్కచర్ల; జూలై 29 ;ప్రభాతవార్త;** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మం డల కేంద్రంలో వీరశైవ లింగాయత్ యూనియన్ ఆద్వర్యంలో నూత నంగా నిర్మిస్తున్న శివాలయానికి తమ వంతు సహకారాలు అందించా లని వీరశైవ లింగాయత్ సంఘం సభ్యులు ఉడికె చంద్రప్రకా ష్, చంద్రయ్య, సుంకరి వినోద్ అన్నారు.సోమవారం మండల కేంద్రానికి చెందిన వడ్ల సింధూజ రాజశేఖర్ కుటుంబ సబ్యులు గుడి నిర్మాణానికి ఆర్తిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ దైవ కార్యానికి మరింత సేవలం దించేందుకు సిద్ధమని అన్నారు. అనంతరం లింగ బలిజ సంఘ సబ్యులు దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విరశైవ లింగాయత్ సబ్యులు దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వార్డును అభివృద్ధి చేసుకుందాం : కౌన్సిలర్

**రూ.5లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం**


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ శాంతమ్మ

**షాద్‌నగర్, జూలై 29, (ప్రభాతవార్త) :** వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, మనమందరం కలిసి వార్డును అభివృద్ధి చేసుకుందామని షాద్‌నగర్ మున్సిపల్ పరిధి లోని 8వ వార్డు కౌన్సిలర్ శాంతమ్మ అన్నారు. సోమవారం వార్డులోని ప్రధాన రహదా రిలో రూ.5లక్షల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను స్థానిక కౌన్సిలర్ శాంతమ్మ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వార్డులో అంతర్గత మురుగు కాలువలు ఏర్పాటుకు మున్సిపల్ శాఖ సహకారం అందించడం చాలా సంతో షంగా ఉందని, ప్రజల సమస్యలు తీర్చడం కోసం తన వంతుగా ఎల్లప్పుడు కృషి చేస్తా నని అన్నారు. మున్సిపల్ చైర్మెన్, కమీషనర్‌లకు వార్డు తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈకార్యక్రమంలో కాలనీ వాసులు శైలజ, యువనాయకుడు సుధీర్, శ్రీనివాస్‌రెడ్డి, యూసఫ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం, మల్లేష్, రాఘవేందర్, కాటా సుధీర్, కార్తీక్, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌రావుకు గురుకుల్ బుక్ ఆఫ్‌ది ఇయర్ అవార్డు


అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్‌రావు

**ఘట్‌కేసర్, జూలై 29, ప్రభాతవార్త:** ఏయూ సహాయ ప్రొఫెసర్ డాక్టర్ మహిపతి శ్రీనివాస్‌రావు రాసిన పుస్తకానికి గురుకుల్ బుక్ ఆఫ్‌ది ఇయర్ అవార్డు లభించింది. ఘ ట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురా గ్ విశ్వవిద్యాలయం అడ్మిషన్స్ డైరక్టర్ డాక్టర్ మహిపతి శ్రీనివాస్‌రావు రాసిన స్పీక్‌టూ రీచ్‌పీక్స్ అనే బుక్ విద్యార్థులకు, ఉద్యో గులకు, పారిశ్రామిక వేత్తలకు వ్యక్తిగత, భావవ్యక్తీకరణ నైపుణ్యతతో పాటు, ఉప న్యాస కళలు పెంపొందించుకోవడానికి దోహ ద పడుతున్నందున గురుకుల్ ఆఫ్‌ది ఇయర్ అవా ర్డుకు ఎంపిక చేశారు. హైదరాబా ద్‌లోని ఓ హోటల్లో జరిగిన కార్యక్రమంలో గురుకుల్ పబ్లిష్ ఫౌండర్ వినీత్ గేరా, బెంగుళూరు జీరో డిఫెక్ట్ కన్సల్టెన్సీ సీఈఓ డాక్టర్ ఎస్.ఎం. జగదీష్‌ల చేతుల మీదుగా శ్రీనివాస్‌రావు అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాసిన పుస్తకం అమెజాన్ బెస్ట్ సెల్లర్ అవార్డు అందించా రని, ఈబుక్ రాయడానికి సహ కరించి ముందుకు నడిపిన ఏయూ యాజమాన్య ంతో పాటు తన మాతృమూర్తి సౌభాగ్య మ్మ, సతిమణి ఎన్.అరుణ్‌కుమార్, సోదరి ఎం. గాయత్రీ, కుమార్తె ఎం.వీణారావులతో పాటు పుస్తకం ప్రాధాన్యతపై గురుకుతల్ బుక్ ఆఫ్‌ది ఇయర్ అవార్డు అందజేసిన ఫౌం డర్ వినీత్‌గేరాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు సందర్భంగా శ్రీనివాస్‌రావును అనురాగ్ వర్సిటీ సీఈఓ ఎస్.నీలిమ, వీసీ, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

## శివారెడ్డిగూడలో వ్యక్తి అదృశ్యం

**ఘట్‌కేసర్, జూలై 29, ప్రభాతవార్త:** భార్యతో గొడవపడి ఓవ్యక్తి ఇంటినుంచి బయటకు తిరిగి రాకుండా పోయిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడకు చెందిన యనమాదిరి చిన్నయ్య (43) ఈనెల 27న మధ్యాహ్నం 3:30 గంటలకు ఇంటి నుంచి పనికి వెళ్తున్నానని చెప్పి తిరిగి రాలేదు. దీంతో అతని భార్య నిర్మల (37) సోమవారం తన భర్త కనిపించడం లేదని ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. 19 సంవత్సరాల క్రితం చిన్నయ్యతో తనకు వివాహం జరిగిందని తమకు ఇద్దరు కుమారులు ఉన్నారని, గత రెండు నెలల నుంచి చిన్న చిన్న విషయాలకు తన భర్త చిన్నయ్య గొడవలు పడుతున్నారని ఆమె తెలి పారు. ఈక్రమంలో శనివారం చిన్నయ్య ఇంటి నుంచి వెళ్లిపోయాడని నలుపు రంగు ఉంటాడని ఎరువు రంగు టీషర్ట్, బ్రౌన్ రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు.

## సీనియర్ సిటిజన్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షులుగా రంగయ్య ఏకగ్రీవం**

**ఘట్‌కేసర్, జూలై 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ (టిఏఎస్‌సీఏ) ఘట్‌కేసర్ మ ండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఘట్‌కేసర్‌లోని గురుకుల్ జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన సమావేశంలో టిఏ ఎస్‌సీఏ రాష్ట్ర అధ్యక్షులు వి.నరసింహరావు, మేడ్చల్ జిల్లా ప్రధానకార్యదర్శి పిఎస్ఎ న్ చౌదరి, ఉపాధ్యక్షులు వి.వెంకట్‌రాంరెడ్డిల ఆధ్వర్యంలో అసోసియేషన్ నూతన కార్యవర్గా న్ని మూడు సంవత్సరాలకు (2024-27) గాను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఘట్‌కేసర్ మండల అధ్యక్షులుగా తోట రంగయ్య, ఉపాధ్యక్షులుగా పల్లె యాదగిరి, ప్రధానకా ర్యదర్శిగా బత్తుల మల్లారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా శ్రీరాం సోమయ్య, వట్టి ఎన్నారెడ్డి, కోశాధికారిగా జిల్లాల పోచిరెడ్డి, కార్యవర్గసభ్యులుగా చిలకమారి కృష్ణ, ఎ.నాగరాజు, ఎం.ముత్యాలుగౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షులు రంగయ్య మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తామని తెలిపారు.

## ఎదులాబాద్ ఆయుర్వేద ఆసుపత్రి వైద్యురాలిగా సరోజ

**ఘట్‌కేసర్, జూలై 29, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ ఆయుర్వేద ఆసుపత్రి వైద్యాధికారిగా సరోజ భాద్యతలు చేపట్టారు. ఇక్కడ మెడికల్ అధికారిగా పని చేసిన సునీత రంగారెడ్డి జిల్లా పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ కొహెడ ఆయుర్వేద ఆసుప త్రికి బదిలీ అయ్యారు. జనగాం ఆసుపత్రి నుంచి సరోజ ఎదులాబాద్‌కు బదిలీపై వచ్చి ఆయు ర్వేద ఆసుపత్రి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రజలకు మెరుగైన ఆయు ర్వేద వైద్య సేవలు అందిస్తామని పురాతన, సాంప్రదాయ ఆయుర్వేద వైద్యాన్ని వినియో గించుకోవాలని ఆమె సూచించారు.

# అంబేద్కర్ జీవితం దేశ ప్రజలందరికీ ఆదర్శం

## పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం : దాస్‌రామ్‌నాయక్,శ్రీనివాస్ బహుదూర్


అంబేద్కర్ నాటక ప్రదర్శనలో దృశ్యాలు

**తలకొండపల్లి, జూలై 29 ప్రభాతవార్త** భారతరత్నం డాక్టర్ భీంరావు రాంజీ జీవితం దేశ ప్రజలందరికీ ఆదర్శనీయమని ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ నాయ కుడు దాస్‌రామ్‌నాయక్ రాష్ట్ర దళిత నాయకులు శ్రీనివాస్ బహదూర్‌లు అన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలో స్థానిక దేవకి గార్డెన్‌లో అంబే ద్కర్ పూలే జ్ఞాన జాతర కమిటీ డిబిఎస్‌యు రైతు సంఘం సంయుక్తగా జి సుధాకర్ కానుగుల వెంకటయ్య నిర్వహించిన ఈ నాటక ప్రదర్శన కార్యక్ర మాలలో ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ నాయకులు దాసరి నాయక్ దళిత సంఘా ల రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ బహదూర్‌లు ముఖ్య అతిధులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అం బేద్కర్ తన జీవితంలోని అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ వాటిని వదులుకుని దళిత బహుజన అణగారిన వర్గాల జాతుల కోసం అభ్యున్నతి అభివృద్ధి కోసం తన జీవితాన్నిత్యాగం చేశాడని వారన్నారు. ఎంతో ఉన్నత చదువులు విద్యావేత్త రాజకీయ శాస్త్ర మేధావి ఆర్థిక వేత్తతోపాటు జ్ఞానానికి అతడు సింబల్గా నిలచడం ఆదర్శనీయమని వారు కొనియాడారు. అం బేద్కర్ జీవిత చరిత్రను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారని ప్రజలు ఆనం దం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూలే జ్ఞాన జాతర వ్యవస్థా పకులు సుదాకర్ సిపిఎం నాయకులు కానుగుల వెంకటయ్య అంబేద్కర్ పూలే జాతర కమిటీ జిల్లా అధ్యక్షుడు దరువుల శంకర్ ఎంపిటిసిల ఫోరం మండల కన్వీనర్ జోగు రమేష్ తలకొండపల్లి మాజీ సర్పంచ్ పెరుమాల లలితజోతయ్య మోహ న్‌రెడ్డి నాయకులు కానుగుల జంగ య్య బాలయ్య టైగర్ జంగయ్య నరసిం హ అశ్వ యాదయ్య పోతు గంటి మల్లేష్ వెంకటయ్యతోపాటు ఆయాగ్రా మాల అంబేద్కర్ సంఘం, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బోనాల తేదీలను ఖరారు చేసిన చైర్మన్

**ఆదిభట్ల జూలై29,ప్రభాతవార్త :** ఆదిభట్ల మున్సిపాలిటీలో బోనాల తేదిల ను మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఖరారు చేశారు. మున్సి పాలిటీలోని వివిధ కుల సంఘాల పెద్దలతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో అందరికీ అనుకూలంగా ఉండేందుకు కుల పెద్దల అనుమతితో ఆగస్టు 1వ తేదిన కట్ట మైసమ్మ బోనాలు ,ఆగస్టు 3 కాటమ య్య బోనాలు, ఆగస్టు 4న పోచమ్మ బోనాలు నిర్వ హించేందుకు తేదిలను ఖరారు చేసుకు న్నారు.ఈ తేదిలపై అందరూ సానుకూలంగా ఉండడంతో ఈ తేదిలను ఖరారు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ నిరంజన్ రెడ్డి వెల్లడిం చారు.ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల పెద్దలు,గ్రామస్తులు, యు వకులు,తదితరులు పాల్గొన్నారు.

## రెండు మండలాలకు సిపిఐ కార్యదర్శిలు ఎన్నిక

**శామీర్‌పేట, జూలై 29, ప్రభాతవార్త** సిపిఐ నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో శామీర్‌పేట మండల సిపిఐ కార్యదర్శిగా డిజి నరేంద్రప్ర సాద్, మూడుచింతలపల్లి మండల సిపిఐ కార్యదర్శిగా టి.రాములు గౌడ్‌లు ఎన్నికయ్యారు. సోమవారం శామీర్‌పేటలో జరిగిన ఈ సమావేశంలో మండల సిపిఐ కమిటీలను కూడ ఎన్నుకున్నారు. శామీర్‌పేట మండల సిపిఐ కార్యదర్శిగా డిజి నరేంద్రప్రసాద్, సిపిఐ సహాయ కార్యదర్శిగా ఎం.అనిత,ఓంకార్ మురళీధర్‌రాజులతో పాటు 13మందితో నూతన కౌన్సిల్‌ను ఎన్నుకోవటం జరిగిందని జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ తెలిపారు.

## ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**సికింద్రాబాద్, జూలై 29 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చడంతో పాటు తెలంగాణ అమర వీరుల కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ అమర వీరుల ఫోరం సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఆర్. రాంబాబు ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫోరం నేతలు సీతాఫల్‌మండిలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటిస్థలం, గౌరవ పింఛన్, ఉద్యమకారులకు గుర్తింపు కార్డులను అందజేస్తామని వాగ్దానం చేసిందన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీల విషయంలో స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఫ్యాక్స్ ద్వారా వినతిపత్రాన్ని పంపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దయానంద్ గంగపుత్ర, లక్ష్మణ్, నర్సింహ్మాచారి, మల్లారి అనిల్, జగన్, శ్యామ్‌రావు, జగ్దీష్, జానకీరామ్, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 4న డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ జయంతి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్, చిత్రంలో జాతీయ వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షుడు ఎల్.వి.చెన్నారావు తదితరులు

**చిక్కడపల్లి, జూలై 29 ప్రభాతవార్త:** పద్మవిభూషణ్ డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ 94వ జయంతి మహోత్సవాన్ని జాతీయ వాయిద్య కళాకారుల సంఘం, రాగవర్ధిని కల్చరల్ సొసైటీ సౌజన్యంతో ఘనంగా నిర్వహించబోతున్నట్లు సంఘం జాతీయ అధ్యక్షుడు ఎల్‌వి.చెన్నారావు వివరించారు. ఆదివారం ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ ఆవిష్కరించారు. ఆగస్టు 4న బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర బొగ్గగనుల శాఖమంత్రి జి.కిషన్‌రెడ్డి, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్, పూర్వ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి, తెలంగాణ సంగీత నాటక అకాడమి అధ్యక్షురాలు అలేఖ పుంజల, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొంటారని వివరించారు.

## గౌడ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**-మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

**చిక్కడపల్లి, జూలై 29 ప్రభాతవార్త:** గౌడ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మాజీమంత్రి, బిఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి నూతన కమిటీ ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్‌గౌడ్, జాతీయ అధ్యక్షుడు నక్కా కృష్ణ మాట్లాడుతూ అన్ని వృత్తులోకెల్లా ప్రమాదకరమైన వృత్తి గౌడ వృత్తి అని, దాదాపు 300 ఫీట్ల ఎత్తులో చెట్లను ఎక్కి ప్రమాదకరంగా మరలా దిగడం అంటే ప్రాణాలతో సాహసంచేయడమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 25శాతం కల్పించాలన్నారు. జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయిపాపన్న జిల్లాగా నామకరణం చేయాలని, ట్యాంక్‌బండ్‌పై సర్వాయిపాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్‌గౌడ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు దర్గా చిన్నపైల్వాన్ గౌడ్, మహిళావిభాగం జాతీయ అధ్యక్షురాలు శైలజగౌడ్, తెలంగాణ మహిళా అధ్యక్షురాలు మాధవి, జాతీయ కార్యదర్శి ముత్యాల బాలరాజ్, సతీష్‌గౌడ్, లక్ష్మణ్, మహేందర్‌గౌడ్, బుద్దిలక్ష్మణ్, శ్రీకాంత్‌గౌడ్, రామ్మోహన్‌గౌడ్, వికాస్, నక్కా శ్రీకాంత్ పాల్గొన్నారు.

## శాంతి,మత సామరస్యం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



కార్యక్రమంలో పాల్గొన్న దక్షిణ మండలం అడిషనల్ డిసిపి షేక్ జహంగీర్,ఫీస్ అండ్ వెల్ఫేర్ కమిటి సెంట్రల్ జోన్ అధ్యక్షులు శ్రీ కిషన్ శర్మ

**చార్మినార్,జూలై 29 ప్రభాతవార్త :** శాంతి మత సామ రస్యం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఫీస్ అండ్ వెల్ఫేర్ కమిటి సెంట్రల్ జోన్ అధ్యక్షులు శ్రీ కిషన్ శర్మ అన్నారు.పాతబస్తీలో సోమవారం జరిగిన శ్రీ మాతేశ్వరీ అమ్మ వారి ఘటాల ఊరేగింపుకు శాంతి సంక్షేమ సంఘం తరుపున స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.దక్షిణ మండలం అడిషనల్ డిసిపి షేక్ జహంగీర్ మాట్లాడుతూ బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా పాతబస్తీలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫీస్ అండ్ వెల్ఫేర్ కమిటికి చెందిన పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోచమ్మ దేవాలయంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ పూజలు



పూజలు నిర్వహిస్తున్న రాజ్యసభ సభ్యుడు ఎం.అనీల్ కుమార్ యాదవ్

**చిక్కడపల్లి, జూలై 29 ప్రభాతవార్త:** అచ్చయ్యనగర్‌లోని పోచమ్మ దేవాలయంలో సోమవారం రాజ్యసభ సభ్యుడు ఎం.అనీల్ కుమార్‌యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత అరవింద్‌కుమార్‌యాదవ్, ముషీరాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజియాదవ్ తదితరులు పాల్గొన్నారు. అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం వేదపండితులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందించారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖేష్ గౌడ్ వర్ధంతి సభలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**అత్తాపూర్ జూలై29,ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరుపేదల పాలిట కల్పతరువు మాజీ మంత్రివర్యులు ముఖేష్ గౌడ్ అన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.సోమవారం కీ.శే ముఖేష్ గౌడ్ 5 వర్ధింతిని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై ముఖేష్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే ముఖేష్ గౌడ్ పేదలకు కోసం చేసిన సేవలు ఎప్పటికి మారవలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన దర్భార్ మైసమ్మ బోనాల ఉత్సవాలు

**-మూడవ రోజు గావు పట్టుడు, బలిగంప ఊరేగింపు**
**-భవిష్యవాణి వినిపించిన సుశీలమ్మ**
**-పూజల పట్ల సంతృప్తి చెందిన అమ్మవారు**
**-పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు**

**మెహిదీపట్నం, జులై 29, ప్రభాతవార్త :** కార్వాన్ దర్బార్ మైసమ్మ, మహంకాళి దేవి అమ్మవార్ల ఉమ్మడి బోనాల ఉత్సవాలు సోమవారం ముగిసాయి. మూడు రోజుల పాటు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగిన బోనాల ఉత్సవాల్లో ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, అధికారులతో పాటు స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. దేవాలయ కమిటీ చైర్మర్ ఠాకూర్ అమర్‌సింగ్ ఆధ్వర్యంలో ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ అన్ని ఏర్పాట్లు చేయగా, దేవాదాయశాఖ అధికారులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయంతో అన్ని ఏర్పాట్లను చేశారు. సోమవారం ఉదయం నుంచే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారీగా తరలిరావడంతో కార్వాన్ పరిసర ప్రాంతాలన్ని అమ్మవారి నామస్మరణతో మారుమ్రోగాయి. మూడవ రోజు అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, అడిషినల్ డీసీపీ నర్సయ్యలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోతరాజు మహంకాళి దేవాలయం నుంచి బయలుదేరి నల్లపోచమ్మ దేవాలయం వద్ద గావు పట్టుడు, రంగం, బలిగంప ఊరేగింపు, విద్యార్థులకు బహుమతుల ప్రధానం, ఫలహారపు బండ్ల స్వాగతం, అమ్మవారి తొట్టెల నిమజ్జన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టప్పాచబుత్ర ఇన్‌స్పెక్టర్ జి.రాములు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు పర్యవేక్షించారు.



బలిగంప ఊరేగింపులో భక్తులు

### తప్పులకు శిక్షతప్పదు : భవిష్యవాణిలో సుశీలమ్మ

కార్వాన్ దర్బార్ మైసమ్మ దేవాలయం వద్ద నిర్వహించిన రంగం కార్యక్రమంలో సుశీలమ్మ పాల్గొని భవిష్యవాణి వినిపించారు. తనకు చేసిన పూజల పట్ల సంతృప్తి వ్యక్తం చేశానని, తప్పులు చేసిన వారికి శిక్ష తప్పదన్నారు. వర్షాలు బాగా కురిసి, పాడి పంటలు సంవృద్ధిగా కురుస్తాయని తెలిపారు. మరో 7 వారాల పాటు దర్బార్ మైసమ్మకు సాకలు పోయడంతో పాటు సుబ్రమణ్య స్వామికి ప్రత్యేక పూజలు చేయాలని పేర్కొన్నారు.

## ప్రతి కళాశాలలో ఆచార్య జయశంకర్ జయంతి వారోత్సవాలు నిర్వహించాలి

**-తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి**



ప్రసంగిస్తున్న తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి

**చిక్కడపల్లి, జూలై 29 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిప్రదాత ఆచార్య జయశంకర్ జయంతి వారోత్సవాలను రాష్ట్రంలోని ప్రతి కళాశాలలో నిర్వహించాలని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి కోరారు. సోమవారం తెలంగాణ లెక్చరర్స్ ఫోరం(టిఎల్ఎఫ్), అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో టిఎల్ఎఫ్ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రముఖ్యసభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ విద్యావిదానంలో సమూల మార్పు కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సమావేశం అభినందించింది. ఇందులో భాగంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు కొనసాగింపుగా తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ప్రతి జిల్లా కేంద్రంలో ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు నిష్ణాతులైన విద్యావంతులను ఒకేవేదికపైకి తీసుకువచ్చి విద్యాసదస్సులను నిర్వహించాలని, మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులతో పాటు నిబంధనలకు అనుకూలంగా స్థానచలనం వెనువెంటనే పూర్తి చేయాలని, మిగిలిన ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి 12 నెలల గౌరవ వేతనం, ఉద్యోగ భద్రతతో పాటు హెల్త్‌కార్డులు కల్పించాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామకృష్ణయ్య, వేణు, కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు గోపినాథ్, అక్రమం, ఫరీద్, తిరుపతి, రవి, జనార్ధన్, ఆంజనేయులు, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజికన్యాయ స్ఫూర్తిప్రదాత జైపాల్‌రెడ్డి

**-రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు**



సభలో ప్రసంగిస్తున్న వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, కుమారస్వామి తదితర నాయకులు

**నాంపల్లి, జులై 29 ప్రభాతవార్త :** ఉన్నతవర్గంలో జన్మించినా జీవితాంతం సమసమాజాన్ని ఆకాంక్షించిన దార్శనికులలో రాజకీయ ప్రముఖుడైన సూదిని జైపాల్‌రెడ్డి సామాజికన్యాయ స్ఫూర్తిప్రదాత అని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. మండల కమిషన్ నివేదికతో వి.పి.సింగ్ ప్రభుత్వం బిసిలకు కేంద్రప్రభుత్వ ఉద్యోగాలలో 27శాతం రిజర్వేషన్లను ప్రవేశపెట్టినప్పుడు నాటి ప్రభుత్వంలో కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డి సేవలు అనిర్వచనీయం, చరిత్రలో సుస్థిరస్థానం సంపాదించుకున్నాయని తెలిపారు. జాతీయ బిసిదళ్ కార్యాలయంలో సంఘ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి ఆధ్వర్యంలో సామాజిక న్యాయం-ఎస్.జైపాల్‌రెడ్డి అనే అంశంపై జరిగిన సదస్సులో ముఖ్యఅతిథిగా వకుళాభరణం పాల్గొని జైపాల్‌రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలితో అంజలి ఘటించి ఘననివాళులర్పించారు. కుమారస్వామి అధ్యక్షోపన్యాసంలో దేశంలోనే మెజార్టీ జనాభా కలిగిన బిసిలు అన్నిరంగాల్లో ఎదిగినప్పుడే దేశం ప్రగతిపథంలో పయనిస్తుందని జైపాల్‌రెడ్డి తనవంతు కర్తవ్యంగా అందుకు చేసిన విశేషకృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ భాగయ్య, డా. వెంకటరమణ, యుగంధర్‌గౌడ్, రేఖారాణి, డా. సరోజనమ్మ, గాదె సమ్మయ్య. రాధిక, శ్రీనివాస్, జి.సతీష్, మురళీకృష్ణ, లక్ష్మణ్‌యాదవ్, పెరిక మహేష్, రఘుపతి ముదిరాజ్ తదితరులతోపాటు వివిధ సంఘాల ప్రతినిధులు, సామాజికవేత్తలు పాల్గొన్నారు.

## ముగిసిన జాతీయస్థాయి జిమ్నాస్టిక్ పోటీలు

**జిమ్‌క్విన్‌లో గాడియంకు 170 పథకాలు**




వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

**హైదరాబాద్, జూలై 29,ప్రభాతవార్త:** నగరంలోని గాడియం స్కూల్‌వేదికగా రెండురోజులపాటు జరిగినఅఖిలభారత స్థాయి జిమ్నాస్టిక్ పోటీలు జిమ్‌క్విన్ 2024 విజయవంతంగా ముగిసాయి. గాడియం స్పోర్టోపియాలో జరిగిన ఈటోర్నిలో దేశవ్యాప్తంగా 600మంది జిమ్నాస్టులు పాల్గొని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈపోటీల్లో 170పథకాలు సాధించిన అతిధ్య గాడియం స్కూల్ విజేతగా నిలిచింది. లెవల్1,2 పోటీల్లో స్థానిక సిమ్నాస్ట్‌లు 146 పతకాలు నెగ్గారు. అందులో 98 స్వర్ణపతకాలు ఉన్నాయి. లెవల్3,4,6స్థాయి పోటీల్లో ఆరుగురు గాడియం జిమ్నాస్టులు మరో 15స్వర్ణాలు సుహా 24పతకాలు సొంతం చేసుకున్నారు. ఈపోటీల ముగింపు వేడుకలకు ముఖ్యఅతిధులుగా అరబిందో పార్మా డైరెక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి, నిత్యానందరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా గాడియం వ్యవస్థాపకురాలు కీర్తిరెడ్డి మాట్లాడుతూ అథ్లెటిక్ నైపుణ్యాన్ని పెంపొందించడంతోపాటు సమగ్ర అభివృద్ధికి తమ స్కూల్‌కు ఉన్న అంకితభావానికి జిమ్‌క్విన్ పోటీలు నిదర్శనమన్నారు. గాయిం 10వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈకార్యక్రమం నిర్వహించడం గర్వించదగ్గ మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈఅద్భుత వారస్వాన్ని కొనసాగిస్తామని కీర్తిరెడ్డి పేర్కొన్నారు.

## సుల్తాన్ షాహిలో ఘనంగా అమ్మవారి ఘటాల ఊరేగింపు



**చార్మినార్,జూలై 29 ప్రభాతవార్త :** పాతబస్తీ సుల్తాన్‌షాహిలో సోమవారం అత్యంత వైభవంగా శ్రీ జగదాంబ మందిరం కమిటి అధ్యక్షులు రాకేష్ తివారీ ఆధ్వర్యంలో శ్రీ అమ్మ వారి ఘటం ఊరేగింపు జరిగింది.భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తి శ్రద్దలతో అమ్మ వారికి పూజలు నిర్వహించారు.అమ్మవారి ఘటం ఊరేగింపు సుల్తాన్ షాహి నుంచి ప్రారంభమై నయాపూల్ వరకు కొనసాగింది.ఊరేగింపులో అమ్మ వారి చిత్రాలు,శ్రీ హనుమంతుడు,దుర్గాదేవి చిత్రాలు భక్తులను ఎంతగానో ఆకుట్టకుంది.ఈ సందర్భంగా సుల్తాన్ షాహిలో గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశారు

## తెలంగాణ సంస్కృతికి బోనాల పండుగ ప్రతీక

**-బిజెపి నాయకుడు బొక్క బాల్ రెడ్డి**



**అత్తాపూర్ జూలై29,ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతికి బోనాల పండుగ ప్రతీక అన్ని రాష్ట్ర బిజెపి నాయకుడు బొక్క బాల్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం ఉప్పర్‌పల్లిలో బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి.బిజెపి నాయకులు బొక్క బాల్ రెడ్డి చెల్లి నిర్వహించిన బోనాల వేడుకల్లో అన్నతో కలిసి పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారి దయతో అందరూ సుఖ:సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.కేంద్ర సహకారంతో బోనాల పండుగకి ఇంకా పేరు వచ్చేలా చూస్తానని ఎంపి డికె అరుణ ప్రకటించడం హర్షణియమని పేర్కొన్నారు.

## నేటి ధర్నాను విజయవంతం చేయాలి

**-జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్**

**అత్తాపూర్ జూలై29,ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా కాలయాపన చేస్తుందని రంగారెడ్డి జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ పేర్కొన్నారు.సోమవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ....పార్టీ ఆదేశాల మేరకు రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి ఎన్నికల సభలో బిసి డిక్లరేషన్ ద్వారా రాష్ట్రంలోని బిసిలకు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న వైఖరిపై నేడు (మంగళవారం ) రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున ప్రతి డివిజన్ నుండి బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**అత్తాపూర్ జూలై29,ప్రభాతవార్త :** స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఆయన నివాసంలో సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి స్పీకర్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి పలు విషయాలు చర్చించారు.

## బోనాల పండుగ వేళ వ్యక్తి ఆత్మహత్య

**చిక్కడపల్లి, జూలై 29 ప్రభాతవార్త:** బోనాల పండుగ వేళ ఓ ఇంట్లో విషాదం చోటుచేసుకుంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఓ వ్యక్తి ఉరివేసకుని ఆత్మహత్యచేసుకున్న సంఘటన చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి జరిగింది. స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ మౌనిక తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆదివారం రాత్రి అచ్చయ్యనగర్ ప్రాంతానికి చెందిన పి.కుమారస్వామి(27) ఫ్లవర్ డెకరేషన్ వ్యాపారం నిర్వహిస్తు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గత కొన్ని సంవత్సరాల నుంచి తన భార్య అఖిల మూడు సంవత్సరాల కూతురు మాన్యశ్రీతో కలిసి అదే ప్రాంతంలో నివాసముంటున్నారు. గత కొన్ని నెలల నుంచి భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు ఏర్పడి అనునిత్యం ఘర్షణపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా ఆదివారం బోనాల సందర్భంగా ఇంట్లో పూజ కార్యక్రమాలను ఇరువురు కలిసి చేసుకున్నారు. రాత్రి భర్తతో కలిసి భోజనంచేయాలని సంకల్పించి ఇంట్లోని మొదటి అంతస్తులో ఉన్న భర్త కుమారస్వామిని పిలవడానికి వెళ్లగా ఎంతకూ తలుపులు తెరవకపోవడంతో తలుపులు పగులగొట్టి తెరిచి చూడగా ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకుని ఉండడం కనిపించింది. ఒక్కసారిగా షాక్‌కు గురైన భార్య అఖిల తన కుటుంబ సభ్యులకు అనంతరం చిక్కడపల్లి పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ మౌనిక సిబ్బందితో కలిసి సంఘటనాస్థలానికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీఆసుపత్రికి తరలించారు. ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య పర్యవేక్షణలో ఎస్ఐ మౌనిక కేసును నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహించారు. భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు రావడం మూలంగానే కుమాస్వామి ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రముఖ సాహితీవేత్త ఓలేటి పార్వతీశంకు సినారె సాహితీ పురస్కారం

**రవీంద్రభారతి, జూలై 29 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, యువకళావాహిన సంయుక్త ఆధ్వర్యంలో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డా. సి.నారాయణరెడ్డి 93వ జయంతిని పురస్కరించుకొని ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశంకు డా. సి.నారాయణరెడ్డి సాహితీ పురస్కారం ప్రదానం చేయనున్నట్లు సంస్థ అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ తెలిపారు. విశ్రాంత ఐఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రాధారాణి పాల్గొని విశిష్ట అతిథులు సారిపల్లి కొండలరావు, రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, సి.ఎల్.ఎన్.గాంధీ, శైలజామిత్ర, ఎస్.వి.రామారావు తదితరులతో కలిసి ఈ నెల 31 బుధవారం రాత్రి రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో డా. ఓలేటి పార్వతీశంను ఘనంగా సత్కరించి డా. సి.నారాయణరెడ్డి సాహితీ పురస్కారం ప్రదానం చేస్తారని లక్ష్మీనారాయణ వివరించారు. సభకుముందు సాహితీ సవ్యసాచి సినారె లఘుచిత్ర ప్రదర్శన; వర్ధమాన గాయకులచే సినారె మధురగీతాలు శీర్షికన సినారె వ్రాసిన ఆణిముత్యాల్లాంటి సినీగీతాల ఆలాపన ఉంటాయని పేర్కొన్నారు.

## తార్నాకలో బోనాల ఉత్సవాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్



బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు మోహన్

**తార్నాక, జూలై 29 ప్రభాతవార్త:** తార్నాక డివిజన్‌లోని లాలాపేట్‌లోగల పోచమ్మ దేవాలయాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ దర్శించుకున్నారు. బోనాల ఉత్సవాల్లో భాగంగా బీజేపీ నాయకుల ఆహ్వానం మేరకు బండి సంజయ్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు వెంకటేష్ గౌడ్, పోచయ్య యాదవ్, మున్నూరు కాపు సంఘం నాయకులు, బీజేపీ నాయకులు గర్షమోహన్, కార్యదర్శి పార్వతి పరమేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ మంత్రిని ఘనంగా సత్కరించారు.

## దేవాలయాల్లో మాజీ కార్పొరేటర్ ప్రత్యేక పూజలు



మహంకాళి ఆలయంలో పూజలు చేసిన మాజీ కార్పొరేటర్ పి.మమతసంతోష్‌గుప్త తదితరులు

**ప్రభాతవార్త అబిడ్స్ ప్రతినిధి:** బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని గోషామహల్ నియోజకవర్గంలోని పలు దేవాలయాల్లో మాజీ కార్పొరేటర్ పి.మమతసంతోష్‌గుప్త దంపతులు ప్రత్యేక పూజలను చేశారు.గోషామహల్,నాంపల్లి,చార్మినార్ నియోజకవర్గాల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో బోనాల ఉత్సవాల ఊరేగింపును అడంబరంగా నిర్వహించారు.జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ గౌలిగూడ మహంకాళి ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. శాలువ కప్పి సన్మానించారు.ఆలయంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూతెలంగాణ ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ బోనాల ఉత్సవాలన్నారు. హోరెత్తిన జానపద నృత్యాలు... తెలంగాణ ప్రాంత వాసులు,జానపద నృత్యాలు,జానపద గేయాలు ప్రాచీన సంప్రదాయాలతో హైటెక్ నగరంలో ఉన్న తమ సంస్కృతిని,సంప్రదాయాన్ని ఏమాత్రం మరిచిపోలేదని బోనాలలో నిరూపించుకున్నారు. ఆదివారం ఆయా దేవాలయాల వద్ద మైకులలో వినిపించే అమ్మవారి జానపద గీతాలతో సంబరాలను చూసేందుకుగాను భక్తులు ఎంతో ఆసక్తి చూపారు.బోనాలను నెత్తిన పెట్టుకుని శివసత్తులు,పోతరాజులు ఓం నమ శివాయ అంటూ చేతిలోని కొరడాలను జులిపిస్తూ పరుగులు తీస్తూ భక్తులకు ఆశీర్వాదాలిచ్చారు.బాజా భంత్రీల మధ్య యువకుల కేరింతలు నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. దీంతో మైకులు హోరెత్తాయి.

## ముఖేష్ గౌడ్‌కు ప్రముఖుల నివాళులు

**గోషామహల్,జూలై 29ప్రభాతవార్త:** దివంగత సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ మంత్రిమూల ముఖేష్‌గౌడ్ నిస్వార్ధ ప్రజా సేవకుడిగా,పేద ప్రజల పెన్నిదిగా ప్రజలకు సేవలందించినగొప్ప నాయకుడని ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కొనియాడారు.మాజీ మంత్రి మూల ముఖేష్‌గౌడ్ ఐదవ వర్ధంతిన్ని పురస్కరించుకుని ఆయన కుమారుడుమూల విక్రమ్‌గౌడ్ సోమవారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన ముఖేష్‌గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి,శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లు హాజరై ముఖేష్‌గౌడ్ చిత్రపటం వద్ద పూవ్వులు వేసి నివాళ్లు ఆర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన కులాల అభ్యున్నతికి ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు.రాష్ట్ర ప్రజలకు ఎంతో సేవ చేశారని గుర్తు చేశారు.గోషామహల్ నియోజక వర్గం ప్రజలకు ఆయన తీరని లోటన్నారు.ఆయన దూరమై ఐదు సంవత్సరాల కాలం అవుతున్నప్పటికి ప్రజలు ఆయన స్మృతులను మరిచిపోలేక పోతున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రం నుంచి పార్టీలకు అతీతకంగా తరలి రావడమే కాకుండా అభిమానులు పెద్ద ఎత్తున్న వచ్చి ముఖేష్‌గౌడ్‌కు నివాళ్లు ఆర్పించారు.ఈ ముఖేష్‌గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో బిజెపి నాయకులు



బోనాల ఉత్సవాలల్లో పాల్గొన్న బిజెపి నాయకులు గోవింద్‌రాఠి

**బేగంబజార్,జూలై 29 ప్రభాతవార్త:** బోనాల ఉత్సవాలల్లో భాగంగా ఆదివారం జరిగిన బోనాల తొట్టెల,బోనాల ఊరేగింపులో బిజెపి నాయకులు గోవింద్‌రాఠి పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు.గోషామహల్ నియోజకవర్గంలోని తుల్జాగూడ,ట్రూప్‌బజార్, మంగళ్‌హాట్,దూల్‌పేట్,గోడేకికబర్,బేగంబజార్ తదితర ప్రాంతాలలో దేవాలయాల్లో అమ్మవారికి పూజలను చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయాలు,సంస్కృతి అద్దం పట్టే విధంగా తెలంగాణ ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.తదితరులు పాల్గొన్నారు.

## బోనాలు వేడుకల్లో పాల్గొన్న మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు



బోనాలు ఉత్సవాల్లో పాల్గొన్న టిపిసిసి మహిళా విభాగం పూర్వ ప్రధాన కార్యదర్శి పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్

**చిక్కడపల్లి, జూలై 29 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం పూర్వప్రధాన కార్యదర్శి పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ సోమవారం బోనాలు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి బోనాలను సమర్పించారు. చిక్కడపల్లి, జవహర్‌నగర్ తదితర ప్రాంతాలల్లో నల్లపోచమ్మ దేవాలయాల్లో బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ ఆలీ షబ్బీర్‌కు మంత్రి పదవి రావాలని, వచ్చిన వెంబడే బోనం తీస్తానని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మారిశెట్టి నర్సింగరావు, గుండు జగదీశ్‌బాబు, సురేందర్ పాల్గొన్నారు.



డాక్టర్ శేషు పద్మారావు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

## డాక్టర్ శేషును సన్మానించిన బ్రాహ్మణ సేవ సంఘం

**జహీరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 2 దశాబ్దాలుగా డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శేషు పద్మారావు బదిలీ సందర్భంగా ఆసుపత్రిలో బ్రహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శేషు పద్మారావు దంపతులను శాలువాలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో సమాజం సంఘం అధ్యక్షులు సురేష్ జోషి, జహీరాబాద్ అధ్యక్షులు రాజ్‌కుమార్ దేశ్‌పాండే, ప్రధానకార్యదర్శి బాల చందర్ జోషి, మహిళా అధ్యక్షురాలు సరితాశేషగిరిరావు, రాఘువేంద్ర కులకర్ణి, మురళి ఐయార్, గాయత్రి ఐయేర్, కవిత జోషి, శ్రీహరి జోషి పాల్గొన్నారు.

## హత్నూరలో ఎంఆర్‌పిఎస్ జెండావిష్కరణ



హత్నూరలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

**హత్నూర, జూలై 29, ప్రభాతవార్త:** ఎంఆర్‌పిఎస్ 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం హత్నూర మండలంలోని హత్నూర, నవాబుపేట గ్రామాలలో జెండా ఆవిష్కరణలు చేసినట్లు ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు మైసగల్ల బచ్చేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఆర్‌పిఎస్ మాదిగల హక్కుల కోసం అంకిత భావంతో పోరాడుతుందన్నారు. మూడు దశాద్దలలో చేపట్టిన ఉద్యమాల గురించి, సాధిందిన విజయాల గురించి వివరించారు. కార్యమ్రంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు జి.ప్రసాద్, ఎం.రాజు, డి.మహేష్, కె.శ్రీకాంత్, దుర్గాదాసు, ఎన్.మొగులయ్య, గంగయ్య, ఎల్లయ్య, అంజయ్య, రాజు, నర్సింలు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతానికి కృషి : సాయిరెడ్డి రాంరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**మర్కుక్, జూలై 29 (ప్రభాతవార్త):** బిజెపి మండల కార్యవర్గ సమావేశాన్ని సోమవారం మర్కుక్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు సింగం సత్తయ్య, కానుకంటి శ్రీనివాస్, సాయిరెడ్డి రాంరెడ్డిలు మాట్లాడుతూ బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్క బిజెపి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. పేదలకు అండగా బిజెపి నిలుస్తుందని, కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్రమోడి సారధ్యంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు మర్చిపోయిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ జయ కేతనం ఎగురవేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుడిక్యాల రాములు, రమేష్‌గుప్త, రాజేందర్‌సింగ్, తాడూరి మహేష్‌గౌడ్, తిరుపతిరెడ్డి, పాండుసింగ్, మధు, మోర్సు కిషోర్‌రెడ్డి, నర్సింలు, చంద్రం, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విరూపాక్ష పరిశ్రమ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### సిఐటియు రాష్ట్ర కమిటి సభ్యులు రాజయ్య



విరూపాక్ష పరిశ్రమను సందర్శించిన సిఐటియూ బృందం

**పటాన్‌చెరు, జూలై 29, ప్రభాతవార్త:** పాష మైలారంలోని వీరుపాక్ష పరిశ్రమలో శనివారం ప్రమాదం జరిగి ముగ్గురు కార్మికులు గాయపడిన సంఘటనలో యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియూ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.రాజయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పాశమైలారం పారిశ్రామికవాడలోగల వీరూపాక్ష ఘటన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గాయపడిన కార్మికులకు వైద్య సౌకర్యం అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విరూపాక్ష పరిశ్రమలో ప్రమాదం జరగకుండా తగిన చర్యలు తీసుకోవడంలో యజమాన్యం విఫలమైందని యజమాన్యంపై చర్యలు తీసుకోవడంతో పాటు, గాయపడిన కార్మికులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు శాంతకుమార్, జైపాల్, రాజశేఖర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షుడికి సన్మానం

**గజ్వేల్ టౌన్, జులై 29 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దేవులపల్లి రాజారాంను సోమవారం అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, కౌన్సిలర్లు, బిఆర్‌ఎస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.



రాజారాంను సన్మానిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎన్‌సి.రాజమౌళి

# విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి

### టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌కుమార్

**సంగారెడ్డి టౌన్, జూలై 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించాలని జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఐబి అమర వీరుల స్థూపం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వై.అశోక్‌కుమార్ మాట్లాడుతూ దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను పరిశీలిస్తే తెలంగాణ రాష్ట్రం విద్యారంగంలో 35వ స్థానానికి దిగజారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్‌లో కేటాయించిన నిధుల తీవ్ర నిరాశకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2లక్షల 91వేల 159 కోట్లతో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యకు కేవలం 21292 కోట్లు కేటాయించడం దారుణంగా ఉందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్లు లక్ష్మయ్య యాదవ్, సంజీవయ్య, సోమశేఖర్, పి భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు నాసర్‌పటేల్, విజయ్ భాస్కర్, జిల్లా కార్యదర్శి అశోక్‌కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్ జగన్నాథం, సోషల్ మీడియా కమిటి సభ్యులు సాయిలుచారి, కంది, రాయికోడ్ ప్రధాన కార్యదర్శులు సిద్దేశ్వర్, నర్సింలు, నాగేశ్వర్‌సాయిలు, పిడియస్‌యు జిల్లా అధ్యక్షులు సురేష్, కార్యదర్శి సందీప్, ఎపిఏటిఎ రాష్ట్ర కార్యదర్శి మోహినోద్దిన్ ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర, సహాయకార్యదర్శి శ్రీకాంత్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గా ప్రసాద్, ఉపాధ్యాయులు ఆరేట్ల రాధ, వీరమణి, రాములు పాల్గొన్నారు.




సంగారెడ్డిలో నిరసన వ్యక్తం చేస్తున్న తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటి బాధ్యులు

# రైతులకు అందుబాటులో శ్రీగంధం మొక్కలు

### అటవీ కళాశాల కేర్స్ సొసైటీ ద్వారా పెంపకం

**ములుగు, జూలై 29 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని ఫారెస్ట్ కళాశాల, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఆగ్రో ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ (కేర్స్) సొసైటీ వారు లక్షా 75 వేల నాణ్యమైన శ్రీగంధపు మొక్కలను నర్సరీలో పెంచుతున్నామని కేర్స్ సొసైటీ జనరల్ సెక్రటరీ, సహాయ ఆచార్యులు డాక్టర్ మిలకురి చిరంజీవరెడ్డి తెలిపారు. ప్రస్తుతం సుమారు పది నెలల వయసున్న ఈ మొక్కలు రైతులకు విక్రయానికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ విలువైన మొక్కలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా తోటల పెంపకం, ఆగ్రో ఫారెస్ట్రీని అభ్యసిస్తున్న రైతుల ప్రయత్నాలకు ఇనిస్టిట్యూట్ మద్దతునిస్తుందన్నారు. ఇది పర్యావరణ పరిరక్షణకు, గంధపు చెక్క పరిశ్రమ వృద్ధికి సహకారం అందిస్తుందని వివరించారు. శ్రీగంధం హార్ట్‌వుడ్ ప్రస్తుత ధర కిలో గ్రాముకు సగటున రూ.6వేలు, ఒక ఎకరానికి సగటున 5వేల కిలోల దిగుబడి అంచనాతో 15-20 సంవత్సరాల తర్వాత దాదాపు రూ.3 కోట్ల ఆదాయం పొందవచ్చని ఆయన అన్నారు.



నర్సరీలో సిద్ధంగా ఉన్న శ్రీగంధం మొక్కలు

గంధానికి ప్రపంచ వ్యాప్తంగా విపరీతమైన డిమాండ్ ఉందని, పరిమళ ద్రవ్యాలు, సౌందర్య సాధనాలు, ఫార్మా స్యూటికల్ పరిశ్రమలో ఉపయోగిస్తున్నారని తెలిపారు. శ్రీగంధపు మొక్కలు, సాగు సూచనలకు మరియు తోటల పెంపకంలో మెళకువల కోసం ఫోన్ నెం. 7330969580లో సంప్రదించాలని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ముదిరాజ్ సంఘం తరపున ఆర్థిక సాయం

**కేశంపేట, జూలై 29 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని లింగం ధన గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బంటు లక్ష్మయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడు కోళ్ల గుమ్మడయ్య అధ్యక్షుడు ముది రాజ్ సంఘం తరపున మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా 11 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగం ధన గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్ద రాములు చిన్నరా ములు మొగిలి లక్ష్మయ్య గొడుగు చిన్న నరసింహ రుక్మయ్య పిట్టల రవీందర్ జంపల్లి రాఘవేందర్ రామకృష్ణ పాల్గొన్నారు.

గ్రామస్తుల ద్వారా లక్ష్మయ్య మరణించిన విషయం తెలుసుకుని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్ వారి కటుంబా నికి 5000 రూపాయలు, గుబ్బ సుదర్శన్ 2000లు, బండెల తిరు పతిరెడ్డి 2000, సిం గిల్ విడో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్ 1000 రూపాయలను వారి కుటుంబానికి ఇవ్వడం జరిగింది.



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మాజీ జడ్పిటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి 5000లు, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రాంరెడ్డి 5000లు మండల జనరల్ సెక్రటరీ రాజేందర్‌రెడ్డి 5000లు మాజీ సర్పంచ్ ప్రతాప్ 2000ల రూపాయలను తమ వంతు సాయంగా అందజేశారు.

## యూనియన్ బ్యాంక్ మేనేజర్‌ను బదిలీ చేయండి



వినతి పత్రం అందిస్తున్న రైతులు

**తలకొండపల్లి, జూలై 29 ప్రభాతవార్త** తలకొండపల్లి మండలం యూనియన్ బ్యాంక్ మేనేజర్‌ను బదిలీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. తలకొండపల్లి మండలంలో యూనియన్ బ్యాంక్‌లో గతం లో పనిచేసిన బ్యాంక్ మేనేజర్ ఎన్నో స్కాములకు పాల్పడ్డారు. ప్రస్తు తం ఇప్పుడు వచ్చిన బ్యాంక్ మేనేజర్ హిందీ అయినటు వంటి వ్యక్తి కాబట్టి అతనికి తెలుగు రావడం లేదు. కావున గతంలో స్కాముల మాదిరిగా జరగకుండా ఉండాలంటే మరి రైతులకు హిందీ రావడంలే దు. బ్యాంక్ మేనేజర్‌కు తెలుగు రావడంలేదు. కావున రైతులకు మేలు జరిగే విధంగా ఇప్పుడున్న మేనేజర్‌ను వైశ్య బ్యాంక్‌కు బదిలీ చేయించి తెలుగు వచ్చే మేనేజర్‌ను తలకొండపల్లికి పంపించవలసిందిగా రైతులు కోరుతున్నారు.

## నైపుణ్యత ఉంటేనే అవకాశాలు

**ఘట్‌కేసర్, జూలై 29, ప్రభాతవార్త:** మెకానికల్ ఆటోమొబైల్ పరిశ్రమలో ఇంజనీర్లకు ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని అమెరికాలోని సదరన్ ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయం రీసెర్చ్ అసిస్టెంట్ షోయబ్‌సిద్దికీ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో మెకానికల్ విభాగం ఐఈఈఈ ఆర్ ఏ ఎస్-ఎన్‌టి క్లబ్-అనురాగ్ అల్యూమిని అసోసియేషన్ ఆధ్వర్యంలో 'క్రియేటివ్ క్రాఫ్ట్స్ సిరీస్' అనే లెక్చర్ సిరీస్ ఈనెల 6 నుంచి జరుగుతున్న సదస్సు ముగిసింది. సైంట్ ఇంజనీరింగ్ సేల్స్ మేనేజర్-కళాశాల పూర్వ విద్యార్థి కె.స్వర్ణచైతన్య 'మెకానికల్ ఇంజనీర్లకు ఆటోమొబైల్ పరిశ్రమలో ఉద్యోగ ఈవకాశాలు, సక్సెస్ స్టోరీస్' పై ఏఎండి సీనియర్ ఆనలిస్ట్ శరతచంద్ర, 'మెకానికల్ ఇంజనీర్లకు డిజైన్ సెక్టార్‌లో ఉద్యోగ అవకాశాలు'పై యాక్సెంచర్ అసిసోయేట్ మేనేజర్ డి.జ్ఞానదీప్, 'మెకానికల్ ఇంజనీర్లకు పరిశోధనా అవకాశాలు'పై సహాయ ఆడిట్ అధికారి ఎం.అనిల్ ప్రభాకర్‌లు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమ నిర్వాహకులు డా.పి.సరిత, డా.ఎస్.జష్‌కుమార్, ఇంజనీరింగ్ డీన్ డా.వి.విజయ్‌కుమార్ పాల్గొనా న్నరు.



కంపనీ కార్మికుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

## బిఆర్‌టియూ నూతన సభ్యుల ఎన్నిక

**మేడ్చల్, జూలై 29. ప్రభాతవార్త :** మేడ్చల్ పారిశ్రామిక వాడలోని రాణే ఇంజన్ వాల్వ్ కంపెనీలో బిఆర్‌టియూ అనుభంద వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమా వేశం లో కమిటి నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడుగా మర్రి రాజశేఖర్‌రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్‌గా నారాయణ, సలహదారులుగా ప్రభాకర్, రమేష్, నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా యా దగిరి, ఉపాధ్యక్షులుగా వెంకట్ రావు, గోపాల్, చంద్రశేఖర్, ఆర్గనై జింగ్ సెక్రెట్రిగా మోహన్‌రెడ్డి, సురేష్, జాయింట్ సెక్రెట్రీగా వెంకటేశ్వర్ రావు, రాజేశ్వర్ రావు, కార్యాలయ కార్యదర్శి సుదర్శన్, ట్రెజర్‌గా జీవ న్‌రెడ్డిలను ఎన్నుకున్నారు.

## డెంగ్యూతో ఇంటర్ విద్యార్థి మృతి

**చిన్నశంకరంపేట, జూలై 29, ప్రభాతవార్త:** డెంగ్యూ లక్షణాలతో ఇంటర్ విద్యార్థి మృతి చెందిన సంఘటన మండల పరిధి సూరారం గ్రామంలో సోమవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సరస్వతి, వెంకటేశంల పెద్దకుమారుడు కుమ్మరి నిఖిల్(నాని 17), భాగ్యనగరంలోని బోరంపేటలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతన్నాడు. ఈనెల 19న కళాశాల విద్యార్థులకు హోమ్ సిక్ సెలవులు ఇవ్వడంతో తల్లిదండ్రులు కుమ్మరి నిఖిల్‌ను ఇంటికి తీసుకొని వచ్చారు. ఆదివారం ఉదయం కుమ్మరి నిఖిల్ ఒక్కసారిగా అస్వస్థతకు గురికాగా చేగుంటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి రక్తపరీక్షలు చేయించగా డెంగ్యూ అని తేలిందని, తెల్ల రక్తకణాలు పూర్తిగా పడి పోయాయని వైద్యులు తెలిపారు. చికిత్స నిమిత్తం భాగ్యనగరంలో రెనోవా ఆసుపత్రికి తరలించారు కుటుంబ సభ్యులు. అదేరోజు అర్ధరాత్రి నిఖిల్ మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకు న్నాయి. ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి ఉండేవాడని, హఠాత్తుగా నిఖిల్ మరణం జీర్ణించుకోలేకపోతున్నామని, మిత్రులు, గ్రామస్తులు తెలిపారు. చేతికందిన కొడుకు తమను సాకుతాడనుకుంటే మమ్మల్ని ఒంటరి చేసి వెళ్లిపోయాడని తల్లితండ్రులు రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించాయి.

# సురంగల్లో ఘనంగా కట్టమైసమ్మకు బోనాలు

**మొయినాబాద్, జూలై 29 ; ప్రభాతవార్త;** రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం బోనాల చవరి రోజు కావడంతో మొయి నాబాద్ మండలంలోని సురంగల్ గ్రామంలో కట్టమైసమ్మ తల్లికి అమ్మలక్కలు బోనంను ఆకర్ష ణీయంగా అలంకరించి అమ్మవారికి సమ ర్పించుకున్నారు. పెద్ద ఎత్తున గ్రామంలోని ప్రతి ఒక్కరూ కలిసి ఒకే సారిగా అమ్మవారికి బోనాలు అర్పించడం జరిగింది. బోనాలతో పాటు అమ్మవారి యొక్క మొక్కులను మేకపోతులను కోళ్లను కట్టమైస మ్మకు సమర్పించుకున్నారు. ప్రతి ఏటా నిర్వహించే బోనాలను ఘనంగా ఈ సంవత్సరం ఇంకా పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగిందని హతమైతే అమ్మ దేవాలయ కమిటీ పెద్దలు తెలియజేశారు. పోతురా జుల విన్యాసాలు బ్యాండ్ డప్పులతో పోతురా జుల ఆటపాటలు యువ కుల ఉత్సాహం జోరుగా బోనాల పండుగను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కట్టమైసమ్మ దేవాలయం కమిటీ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో ఊరేగింపుగా వస్తున్న పోతురాజు, ప్రజలు



కంగ్టిలో వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ విజయ్‌కుమార్ తదితరులు

## కంగ్టిలో వాహనాల తనిఖీ

**కంగ్టి, జూలై 29 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో సోమవారం ఎస్‌ఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీచేశారు. తనిఖీలో అనుమతి లేని ఎనిమిది ద్విచక్ర వాహనాలను సీజ్ చేశామని ఈ సందర్భంగా ఎస్‌ఐ విజయ్‌కుమార్ తెలిపారు. ప్రతి వాహనదారుడు లైసెన్సులు కలిగి ఉండాలని, చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. అలాగే హెల్మెట్ ధరించి వాహనాలు నడిపించాలని చెప్పారు. పిల్లలకు వాహనాలు ఇస్తే ఏదైన ప్రమాదం జరిగితే తల్లిదండ్రులపైన కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌ఐ నారాయణ, బిచ్చయ్య, నరేందర్, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కార్మికులకు రేయిన్ కోటులు పంపిణీ

**నారాయణఖేడ్, జూలై 29, ప్రభాతవార్త:** వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ కార్మికులకు సోమవారం రేయిన్ కోటులు, బూట్లు, సేఫ్టీ జాకెట్, గ్లౌజెస్ తదితర వస్తువులను మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో కార్మికులు మురుగుకాల్వలను శుభ్రయం చేస్తూ ఉంటారని, అందుకు వారికి అవసరమైన వస్తువులను అందచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ అధికారి శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**కోహెడ, జూలై 29, ప్రభాతవార్త :** ఇటీవల మండల పరిధిలోని సముద్రాల గ్రామానికి చెందిన బొప్పనపల్లి తిరుపతి కోహెడ మండల కుర్మ సంఘం సహాయకార్యదర్శి తండ్రి బొప్పనపల్లి బీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. మండల కుర్మ సంఘం ఆధ్వర్యంలో 50 కిలలో బియ్యం అందజేశారు. అలాగే ఇటీవల మరణించిన పరివేద గ్రామానికి చెందిన మీస మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మండల కుర్మ సంఘం అధ్యక్షులు కోనే శేఖర్ మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించి బియ్యం వితరణ చేయడం జరుగుతుందన్నారు. కుర్మ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కుర్మ సంఘం నాయకులు చిగురు కొమురయ్య, చుక్క అశోక్, కూకట్ల శ్రీశైలం, మీసా కొమురయ్య, చిగిరి రాజమల్లయ్య, భూముల కనకయ్య, బొప్పనపల్లి స్వామి, గుడ్ల అశోక్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**జగదేవ్‌పూర్, జూలై 29 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని డప్పు కమలమ్మ ఇటీవల మృతిచెందడంతో విషయం తెలుసుకున్న బిఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ద నాగరాజు వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా కొద్ది రోజుల క్రితం తపాసుపల్లి రమేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఈ విషయం తెలుసుకొని అతన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తాము సంపాదించిన సంపాదనలో కొంత మేరకు గ్రామ ప్రజల సేవకు వినియోగిస్తున్నానని, ఆపదలో ఉన్న పేద వారికి ఆర్థిక సహాయం చేయడంలో ఎంతో ఆనందం ఉందని అన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి : ఎస్ఐ




మాట్లాడుతున్న ఎస్‌ఐ విజయ్ భాస్కర్

**అక్కన్నపేట, జూలై 29, ప్రభాతవార్త :** ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్‌ఐ విజయభాస్కర్ అన్నారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో ప్రజలకు సైబర్ నేరాలు, గంజాయితోపాటు ఇతర మత్తు పదార్థాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెల్‌ఫోన్‌లకు గుర్తు తెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దని, బ్యాంక్ వివరాలు, ఎటిఎమ్ కార్డుల నంబర్లు ఎవరికి చెప్పవద్దని అకౌంట్‌కు సంబంధించిన సమస్యలు ఉంటే నేరుగా బ్యాంకులకు వెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. ప్రజల అశ్రద్ధతోనే సైబర్ నేరాలు జరుగుతున్నాయని, నేరాల పట్ల అవగాహన కలిగి ఉంటే వీటి బారిన పడకుండా జాగ్రత్తగా ఉండవచ్చున్నారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌లో ఎలాంటి అవసరం ఉన్నా నేరుగా సంప్రదించాలని, అత్యవసరమైతే 100కు ఫోన్ చేయాలన్నారు.

## ఈత వనం పెంచి, ప్రజల ఆరోగ్యాని కాపాడండి

### -నర్సాపూర్ ఎక్సైజ్ ఎస్సై రాఘవేందర్‌రావు

**కౌడిపల్లి, జూలై 29, ప్రభాతవార్త:** వన మహోత్సవంలో భాగంగా ప్రతి గ్రామంలోని గౌడన్నలు ఈత వనం పెంచి, ప్రజల ఆరోగ్యాని కాపాడాలని నర్సాపూర్ ఎక్సైజ్ ఎస్సై రాఘవేందర్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం నాడు వన మహోత్సవంలో భాగంగా మండల పరిధిలోని కొట్టాల, వెల్మకన్నె గ్రామ చెరువు కట్టలపై నర్సాపూర్ ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో ఈత మొక్కలను నాటినారు. ఈ సందర్భంగా ఎస్సై రాఘవేందర్‌రావు మాట్లాడుతూ ఈత వనాలు లేకపోతే కల్తీకల్లు ద్వారా సామాన్య ప్రజల ఆరోగ్య క్షీణించే ప్రమాదం ఉన్నందున గ్రామస్థులు, గౌడ సంఘం సభ్యులు క్రమంతప్పకుండా ఈత మొక్కలను నాటి, వాటి పరరక్షణ బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. ప్రతి గ్రామ పెద్దచెరువు కట్టలపై, కుంటలు, బీడు భూములల్లో ఈతవనం పెంచినట్లైతే స్వచ్ఛమైన కల్లు వస్తుందని, దీంతో ప్రజల ఆరోగ్యాని కాపాడడేమే కాకుండ మానవుల మూత్రపిండాల శుద్ధి కేవలం కల్లు ద్వారానే జరుగుతుందని డాక్టర్లే ధృవీకరణ చేసిన విషయాని ఆయన గుర్తు చేశారు. వెల్మకన్నె అమ్మక చెరువు, కొట్టాల, లింగంపల్లి గ్రామాలలో ఈత మొక్కలను గౌడన్నలతో పాటు గ్రామ ప్రజలచేత ఎక్సైజ్ అధికారులు నాటించారు. ఈ కార్యక్రమంలో ఈయన తోపాటు ఎస్సై అజీజ్ అహ్మద్, హెడ్ కానిస్టేబుల్ తిరుమలయ్య, సిబ్బంది ప్రణయ్, సాయికిరణ్, అన్నపూర్ణ, మాజీ సర్పంచ్ రాజేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీన్‌రెడ్డి, గౌడ సంఘం సభ్యులు గంగాగౌడు, యాదుల్ గౌడు, రవిగౌడు, శివ గౌడు, గ్రామస్థులు తదితరలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, నగదు అవార్డులు

అతిపెద్దఅంతే అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న 2024 ప్రారంభంలో 15 వైభవోపేతమైన సంవత్సరాలను వేడుక చేసుకుం టున్న ఆకాష్ ఎడ్యు కేషన్ సర్వీసెస్ లిమిటెడ్ 7-12 తరగతి విద్యార్థులకు 100శాతం వరకు స్కాలర్‌షిప్‌లు నగదు అవార్డులను అందిస్తోంది. సీఈఓ అండ్ ఎండీ దీపక్ మెహ్రోత్రా మాట్లాడుతూ అసంఖ్యాకమైన విద్యార్థుల ఆకాంక్షలు సామర్థ్యాల మధ్య అంతరాన్ని తగ్గించడంలో అంతే కీలక పాత్ర పోషిస్తుందన్నారు.